## పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఓయూ పరిధిలోని పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు చెప్పారు.

## హోటల్ మేనేజ్‌మెంట్ పరీక్ష తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఓయూ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్‌ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్ష తేదీలను మార్చినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 30వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు గతంలో ప్రకటించామని, పరీక్షలను అదే రోజు నుంచి నిర్వహిస్తున్నప్పటికీ, వివిధ పరీక్ష తేదీలను మార్చినట్టు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఓయూ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, మూడో సెమిస్టర్ మేకప్ పరీక్ష ఫీజును ఈనెల 25వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 28 వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూడొచ్చని సూచించారు.

# ఐకమత్యమే గంగపుత్రుల బలం

● ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంలో నేతలు

సికింద్రాబాద్, నవంబర్ 21: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని సికింద్రాబాద్‌లో గంగపుత్రులు, ఆ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. వారాసిగూడలోని గంగపుత్ర స్థానిక సంఘం, గంగపుత్ర సంక్షేమ సంఘం, గంగపుత్ర సొసైటీ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేశబోయిన రఘు మాట్లాడుతూ చేపల వేట మా జన్మ హక్కు అని, ఐకమత్యమే మన బలం అని అన్నారు. ఐకమత్యంతోనే ఏదైనా సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కర్మకొండ సత్యనారాయణ, చల్లూరు సంజీవ్‌కుమార్, కుర శంకరయ్య, పారుపల్లి నరహరి, పాక సత్యనారాయణ, పూస రాజ్‌కుమార్, చల్లూరు మల్లేశం, అంబటి రమేశ్, ముద్రగడ శివ తదితరులు పాల్గొన్నారు.

### 'వారసిగూడ' ఆధ్వర్యంలో..

గంగపుత్ర సంఘం వారసిగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. సభ్యులంతా కలిసి కట్టుగా ఉంటూ తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మోసం రాజలింగం, కార్యదర్శి యెర్రబోయిన మల్లేశం, కోశాధికారి మూట గణేశ్, రాచమల్ల కృష్ణమూర్తి, పాక గాలేశ్, కట్కూరు అశోక్, నగరపు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



వారాసిగూడ గంగపుత్ర సంఘం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు

## అధిక వరి పంటకు కారకుడు కేసీఆర్



చిక్కడపల్లి, నవంబర్ 21: ఈ ఏడాది దేశంలోనే, ఉమ్మడి రాష్ట్రంలో సైతం పండనంత వరి పంట తెలంగాణ రైతులు పండిచడానికి కారణం రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టే కారణమని ప్రముఖ న్యాయవాది పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆయన తీసుకున్న విధానాలు, నిర్ణయాలే ఇందుకు దోహదపడ్డాయని గురువారం కవాడిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. పండిన పంట గురించి గొప్పగా చెప్పుకోవడం సీఎం రేవంత్‌రెడ్డి వంతైందని అన్నారు. రైతులు పండించిన వడ్లకు ఇస్తామన్న రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రాన్ని తీసుకురావడంతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘతన కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ విజన్ వల్లే వర్షపు నీటిని ఒడిసి పట్టే విధంగా రాష్ట్రంలోని 40వేల చెరువులను మిషన్ కాకతీయ పథకం ద్వారా మరమ్మతులు చేశారని గుర్తుచేశారు. అందువల్లే భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. ఎండకాలంలో సైతం చెరువులు నీటితో కళకళలాడయని పేర్కొన్నారు. ఎవ్వరూ ఎన్ని చెప్పినా కేసీఆర్ దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలు, అమలుచేసిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలు కొనియడని దినమే లేదన్నారు. ఈ నగ్న సత్యాన్ని కొంత మంది జీర్ణించుకోవడం లేక విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## సీసీరోడ్డు పనుల పరిశీలన



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట, నవంబర్ 21: దశాబ్దాలుగా బస్తీ, కాలనీల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి అన్నారు. నార్త్ లాలాగూడ ఇంద్రానగర్‌లో జరుగుతున్న సీసీ నిర్మాణ పనులను గురువారం ఆమె జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు సహకారంతో డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని ఆమె తెలిపారు. రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ పద్మలత, ఏఈ ఆశిష్ తివారీ, బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, సత్తయ్యగౌడ్, దాసరి శ్రీనివాస్, అమర్ బాన్సోడే, హన్మంత్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ హేమ



ట్రాఫిక్ తిప్పలు తలెత్తకుండా చూడాలని కానిస్టేబుల్‌కు సూచిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, నవంబర్ 21: సీతాఫల్ మండిలోని ఏక్ నంబర్ లైన్ వద్ద జరుగుతున్న టేబుల్ డ్రైన్ వర్క్‌ను కార్పొరేటర్ హేమ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు చిలకలగూడ చౌరస్తా నుంచి సీతాఫల్‌మండి చౌరస్తా వరకు జరుగుతున్నాయని, రూ.50లక్షల వ్యయంతో చేపట్టినట్టు తెలిపారు. త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారాలు నిర్వహించుకునేలా చూడాలి

అడ్డగుట్ట, నవంబర్ 21: ఏళ్ల తరబడి వీధి వ్యాపారాలనే నమ్ముకొని జీవనాన్ని సాగిస్తున్న తమ బతుకులను ఆగం చేయొద్దని వీధి వ్యాపారులు అధికారులను కోరారు. మెట్టుగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుమారు 12 ఏండ్లుగా మెట్టుగూడ రైల్వే డిగ్రీ కళాశాల నుంచి ఆలుగడ్డ బావి వరకు రోడ్డుకు ఇరువైపుల వ్యాపారాలను నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ట్రాఫిక్ పోలీసులు రోడ్డుకు ఇరువైపుల వ్యాపారాలను నిర్వహించొద్దని బండ్లను పూర్తిగా తొలగించారన్నారు. తాము డైలీ ఫైనాన్స్ తీసుకొని వ్యాపారాలు నిర్వహించుకుంటామని, బండ్లను తొలగించడంతో సదరు డబ్బులు కట్టలేక లలిత(62) అనే స్ట్రీట్ వెండర్ మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్ట్రీట్ వెండర్స్ రమేశ్, జాఫర్, గంగా, యాకుబ్ పాల్గొన్నారు.



మెట్టుగూడలో లలిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీధి వ్యాపారులు

SVIT
SWAMI VIVEKANANDA INSTITUTE OF TECHNOLOGY
Under the Management of Mahbub College (MHSS)
(UGC-AUTONOMOUS)
Affiliated to JNTUH, Hyderabad & Approved by AICTE NewDelhi
Mahbub College Campus, Patny Centre, S.D Road, Secunderabad, Telangana-500003.
Ph: 7207824778, 7207824779, Website: www.svit.ac.in.
APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSITIONS
Teaching Staff
Principal, Professor/ Assoc. Professor/ Asst. Professor in CSE/CSE(CS)/ CSE (AI & ML/CSE (DS)/ CSE (IOT/AI & DS/ ECE/ CIVIL/MECH/ Mathematics/ Physics/ Chemistry/ English/ Environmental Science/ MBA
Non Teaching Staff
PD, AO & Placement officer/ Lab Assistants/ Technicians/ Programmers (ECE/EEE/CSE/CIVIL/MECH)/ Accountant/ Clerks/ Office Asst's/ Security.
Qualifications, Experience & Salary as per AICTE/JNTUH Norms
Suitable candidates may send their Bio-Data, all the copies of Certificates & 2 Photographs to principalp7@gmail.com
Sd/- Secretary

## వీసీని సన్మానించిన టీజీవో నాయకులు



వీసీకి శుభాకాంక్షలు తెలుపుతున్న గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్‌ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణాయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణాయాదవ్ మాట్లాడుతూ ఓయూలో మిగిలిన సర్వీసెస్ అసోసియేషన్స్‌తో పాటు గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్‌కు సైతం ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పరీక్షలకు నిర్వహించిన పరీక్షల ఫలితాలు విడుదల చేసి, ఇంటర్వ్యూలు నిర్వహించి, పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ బోయ కుమార్, నాయకులు మహ్మద్ ఖాదర్, డాక్టర్ జె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు సత్వరమే అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్రబాబు

చిక్కడపల్లి, నవంబర్ 21: పెన్షనర్ల కమ్యూటేషన్ మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను సత్వరమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేంద్రబాబు, ఎంవీ నర్సింగరావు మాట్లాడారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పటిష్టపరిచి పెన్షనర్లకు, కుటుంబ సభ్యులకు నగతు రహిత సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా అరణ్యరోదనగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్ల మెడికల్ బిల్లులను త్వరితగతిన పరిష్కారించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బి.నర్సయ్య, పలు జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో వేధింపులు కేసు నమోదు

వెంగల్‌రావునగర్, నవంబర్ 21: పదో తరగతి చదువుతున్న విద్యార్థినిని ప్రేమ పేరుతో వేధించాడు. కలిసి దిగిన సెల్ఫీని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానని బెదిరించాడు..తనకిచ్చి పెండ్లి చేయాలని కుటుంబ సభ్యులపై ఒత్తిడి చేశాడు. నిలదీసిన ఆమె తల్లిని సైతం వేధించడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. మధురానగర్ పీఎస్ పరిధిలో ఉండే బాలిక (15) పదో తరగతి చదువుతున్నది. అదే ప్రాంతానికి చెందిన సంతోశ్ (30) పరిచయం పెంచుకొని సెల్ఫీ ఫొటో దిగాడు. తనను పెండ్లి చేసు కోవాలని వేధించసాగాడు. చేసుకోకుంటే తనతో దిగిన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానని బ్లాక్‌మెయిల్‌కు దిగాడు. విషయాన్ని తల్లికి చెప్పుకోగా, ఆమె సంతోష్‌ను నిలదీయడంతో ఆమెను సైతం బెదిరించా డు. దీంతో బాలిక.. తన తల్లితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

హిమాయత్‌నగర్, నవంబర్ 21: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ పీఎస్ ఎస్సై విజయ్ సూచించారు. హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం హిమాయత్‌నగర్‌లోని న్యూ చైతన్య జూనియర్ కాలేజీలో సైబర్ నేరాలపై అవగాహన జరిగింది. ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ వినియోగం పెరిగిపోయిన నేపథ్యంలో వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని ఆగంతకులు పార్శిల్ వచ్చిందని, పార్ట్‌టైం ఉద్యోగం, లోన్స్ ఇస్తామని మాయ మాటలు చెప్పి మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఓటీపీ, ఏటీఎం పిన్, సీవీవీ, బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పాలని కోరితే స్పందించవద్దన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ యూనిట్ కానిస్టేబుల్ ప్రణీత, భాస్కర్ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి



టకారాబస్తీలోని ఎమ్మెల్యే పద్మారావు నివాసంలో తమ సమస్యలను వివరిస్తున్న ఆశా వర్కర్లు

సికింద్రాబాద్, నవంబర్ 21: ఆశా తెలంగాణ ప్రతినిధుల బృందం గురువారం రాత్రి సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్‌తో సమావేశమయ్యారు. టకారాబస్తీలోని ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను ఆయనకు వివరించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ప్రధానంగా వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రతను కల్పించాలని పేర్కొన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల స్వరోత్సవం అభినందనీయం



చిక్కడపల్లి, నవంబర్ 20: రోశిరెడ్డి రంగస్థల స్వరోత్సవం అభినందనీయం అని విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైన మాట్లాడారు. ఎన్నో కష్ట నష్టాలకోర్చి నాటకాన్ని మాత్రమే జీవితంగా భావించిన రోశిరెడ్డి పట్టుదల అంకితభావం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. భక్త చింతామణి నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ఏవీ రాజ్‌గోపాల్ అధ్యక్షత వహించిన సభలో సినీ రచయిత బుర్ర సాయిమాదవ్, సంఘ సేవకులు కాటం శివారెడ్డి, రాఘురాంనాయుడు పాల్గొన్నారు.

## యువతికి వేధింపులు.. వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, నవంబర్ 21: పరిచయాన్ని అడ్డుగా పెట్టుకుని యువతిని వేధిస్తుండడంతో పాటు ఆఫీసుకు వచ్చి అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జూబ్లీహిల్స్‌లోని ఓ చానెల్‌లో యాంకర్‌గా పనిచేస్తున్న యువతి(30)కి, హరీశ్ అనే వ్యక్తితో పరిచయం ఉంది. వారిద్దరూ ప్రేమించుకున్నారు. అయితే ఏడాది క్రితం హరీశ్ వేరే అమ్మాయిని పెండ్లి చేసుకోవడంతో యువతి అతడిని దూరం పెట్టింది. కొన్ని రోజులుగా హరీశ్ బాధిత యువతికి ఫోన్లు చేస్తుండడంతో పాటు వెంటపడి వేధిస్తున్నాడు. తనతో మాట్లాడవద్దని యువతి చెప్పి నా వినిపించుకోకుండా మూడు రోజుల క్రితం నేరుగా ఆమె పనిచేస్తున్న ఆఫీసు వద్దకు వచ్చాడు. మద్యం మత్తులో తీవ్ర పదజాలంతో ఆమెను అసభ్యకరంగా దూషించాడు. నోటికి వచ్చినట్టు మాట్లాడుతూ ఫోన్‌లు చేస్తున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడు హరీశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 27న ప్రేదేను విజయవంతం చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 21: ఈనెల 27న ఓయూలో నిర్వహించ తలపెట్టిన ప్రేదేను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ నతానియల్, జేఏసీ చైర్మన్ గడ్డం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమానికి వివిధ విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## చట్టాలను కఠినంగా అమలు చేయాలి

అడ్డగుట్ట, నవంబర్ 21: చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారానే ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడం సాధ్యమని దిశ కమిటీ సభ్యురాలు శారద అన్నారు. గురువారం ఆమె చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, వారాసిగూడ సీఐ సైదులును కలిశారు. ఈ సందర్భంగా ఆడిపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, నియంత్రణపై ఆమె ఏసీపీతో చర్చించారు. పోలీసులకు తమ సహకారంతో ఎల్లప్పుడు ఉంటుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో నేతలు ప్రభుగుప్తా, మద్దెర్ల శ్యామ్‌సుందర్, వీరన్న, గంగాధర్‌యాదవ్, మహేశ్, శ్రీనివాస్‌ముదిరాజ్, రవీందర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that, Mr. Jangam Shiva Kumar & Mrs. Jangam Saisalini have availed a loan facility from my client M/s. Yes Bank Ltd. having one its office at Begumpet, Hyderabad by mortgaging the below mentioned property. In this connection the above persons have deposited the original link document pertaining to the said property bearing Registered sale deed No. 1426/2002 dated 29.07.2002 (SRO S. R. Nagar), which was executed by Mr. Mahboob Hasan Latif & others in favor of Mr. Sattiraju Sri Harsha.

My client states that, the said original document was misplaced in their office premises and not traceable till date. Therefore, all are hereby cautioned not to deal with the below mentioned property based on the said lost document. In case if anybody dealing with the said property in any manner whatsoever, the same shall be subject to right and mortgage of Yes Bank. Therefore this public notice.

SCHEDULE OF PROPERTY

All that the Flat bearing No. 210, in Second floor in the complex known as Maruti Sadan, with a built up area of 1220 Sq. feet, along with an undivided share of land admeasuring 35.0 Sq. yards out of the total extent of 3000 Sq. yards, under ward No. 6, Block No. 3, situated at Somajiguda, Hyderabad and bounded by:- North: Apartment No. 211, South: Corridor, East: Open to sky, West: Corridor.

Sd/- K. RAJA GOPAL REDDY
B.RAMA CHANDRA REDDY,
Advocates
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park
Hyderaguda, Hyderabad -29.
Cell: 9866313940, 9000763973

# కొనసాగుతున్న అంబేద్కర్ వర్సిటీ ఉద్యోగుల ఆందోళన



బంజారాహిల్స్,నవంబర్ 21: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీకి చెందిన 10ఎకరాల స్థలాన్ని జేఎన్‌ఏఎఫ్‌ఏయూకు కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వర్సిటీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కొనసాగుతోం ది. గురువారం మధ్యాహ్న భోజన విరామసమయంలో ఉద్యోగులంతా నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డాక్టర్ వేణు గోపాల్‌రెడ్డి, డాక్టర్ జి.అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన వడ్డెర సంఘం నేతలు



చిక్కడపల్లి, నవంబర్ 21: వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జెరిపిటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ ఎత్తరి అంతయ్య గురువారం రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఓర్సు కృష్ణ, ఆలిండియా ఎస్టీ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదరిశ పీవీ రమణ పాల్గొన్నారు.